సాక్షి కర్నూలు

శుక్రవారం । 15 । సెప్టెంబర్ । 2023



ఉరుకుందలో ప్రత్యేక పూజలు
కౌతాళం: అమావాస్య సందర్భంగా ఉరుకుంద ఈరన్న స్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.



23న స్నాతకోత్సవం
ట్రిపుల్‌ఐటీడీఎంలో 5వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆచార్య డీవీఎల్ఎన్ సోమయాజులు, రిజిస్ట్రార్ ఆచార్య గురుమూర్తి తెలిపారు. IIలో



చిరునవ్వుల వడ్డింపు
అమ్మ చేతి వంట ఎంతో కమ్మగా ఉంటుంది. అక్కాచెల్లెళ్లు చిరునవ్వుతో వడ్డిస్తుంటే ఇంకో ముద్ద ఎక్కువ తినాలనిపిస్తుంది. ఇప్పుడిప్పుడే హోటళ్లలో ఇంటి వాతావరణం కనిపిస్తోంది. IIలో

సైకిల్ చట్రంలో సైనికులు!

ఏ పార్టీలో ఉన్నాం..
ఎవరి కోసం పనిచేస్తున్నాం

- ఒంటరిగా వైఎస్సార్‌సీపీని ఎదుర్కోలేమని తేల్చిన జనసేనాని
- పొత్తు ప్రకటనపై ఉమ్మడి జిల్లాలోని జనసైనికుల్లో నిర్వేదం
- మరోపార్టీకి పనిచేయడం ఏంటనే చర్చ
- గత ఎన్నికల్లో ఆదోని మినహా జనసేనకు డిపాజిట్లు గల్లంతు
- కొన్ని నియోజకవర్గాల్లో ఒక శాతం కూడా దక్కని వైనం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన మధ్య పొత్తు పొడిచింది. జనసేన ఆవిర్భావం నుంచి టీడీపీ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ అధ్యక్షుడు పాకులాడటం తెలిసిందే. 2014 ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన జనసేన, 2019లో టీడీపీని కాదని లెఫ్ట్ పార్టీలతో జట్టుకట్టింది. అయితే జనసేన బలం ఏంటో తేటతెల్లమైంది. జనసేనతో లెఫ్ట్ పార్టీలు, బీఎస్పీ కలిసి పోటీ చేసినా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2.15శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మరోవైపు అధికార వైఎస్సార్‌సీపీకి రికార్డు స్థాయిలో 51.5శాతం, ప్రతిపక్ష టీడీపీకి 35.10శాతం ఓట్లు దక్కాయి. మరో ఆసక్తికర విషయం ఏంటంటే జనసేన కంటే కొన్ని నియోజకవర్గాల్లో సీపీఐ, సీపీఎం, బీఎస్పీకి ఎక్కువ ఓట్లు పోలవడం. దీన్ని బట్టి చూస్తే జనసేన బలం ఏంటో? ఆ పార్టీ భవిష్యత్తు ఏంటో స్పష్టమవుతోంది.

– సాక్షి ప్రతినిధి కర్నూలు

జనసేన ఆవిర్భవించి దశాబ్దకాలం అవుతున్నా ఇప్పటి వరకూ ఆ పార్టీకి రాజకీయ స్వరూపమే లేదు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీ, నియోజకవర్గ బాధ్యులు లేని పార్టీ జనసేన. బహుశా రాజకీయ స్వరూపం, పార్టీ నిర్మాణం లేని ఏకైక పార్టీ జనసేన మాత్రమే ఉంటుంది. దీన్నిబట్టే చూస్తే పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించి, ప్రజాసమస్యలపై పోరాటం చేద్దాం.. అధికార, ప్రతిపక్షాలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుదామనే ఆలోచన లేదనేది స్పష్టంగా అర్థమవుతోంది. చివరకు ప్రతిపక్షపార్టీ 23 సీట్లకే పరిమితమై ఘోర ఓటమితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో కూడా ప్రత్యామ్నాయంగా ఎదుగుదామనే ఆలోచన జనసేన చేయకపోవడం గమనార్హం. టీడీపీకే వంత పాడుతుండటం చూస్తే జనసేన అంతరార్థం, లక్ష్యం ఏంటో తెలుస్తోంది. పవన్‌కళ్యాణ్ కేవలం తన అవసరం కోసం ఓ పార్టీ స్థాపించడం, తనకు నచ్చిన వారికి మద్దతు ఇచ్చేందుకు, జనసేన పార్టీ పేరుతో కార్యకర్తలను వాడుకుని ఎన్నికల సమయంలో టీడీపీ జెండా మోయించడం మినహా మరో లక్ష్యం ఆ పార్టీకి లేదనేది స్పష్టం. కర్నూలు, నంద్యాల జిల్లాలోని రాజకీయపార్టీల నేతలు, విశ్లేషకులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

> పవన్‌కళ్యాణ్ ప్రకటనపై జనసైనికులు నిర్వేదంలో మునిగిపోయారు. తాము ఏ పార్టీలో ఉన్నామో, ఎవరి కోసం పనిచేస్తున్నామో తెలియని అయోమయంలో ఉన్నామని, బహుశా ఏ పార్టీ కార్యకర్తలకు ఈ వేదన ఉండదనే చర్చ జరుగుతోంది. పార్టీని నడపటం చేతకానప్పుడు, రాజకీయం తెలియనప్పుడు పార్టీని టీడీపీలో విలీనం చేస్తే సరిపోతుందని ఆళ్లగడ్డకు చెందిన ఓ జనసేన పార్టీ నేత 'సాక్షి'తో ఆవేదన వ్యక్తం చేశారు.



పార్టీకి దూరమయ్యే యోచనలో జనసైనికులు, బలిజలు

నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో బలిజ సామాజికవర్గం ఓట్లు 40వేల దాకా ఉన్నాయి. నంద్యాలలో 35వేలకు పైనే. అలాగే బనగానపల్లి, డోన్‌లో కూడా మంచి ఓటు బ్యాంకు ఉంది.

- అయితే 2019 ఎన్నికల్లో 2057 ఓట్లు మాత్రమే జనసేనకు పోలయ్యాయి. అంటే 1.10శాతం మాత్రమే.
- నంద్యాలలో 5,995 ఓట్లు, అంటే 3.04 శాతం మాత్రమే పోలయ్యాయి. బనగానపల్లిలో మరీ ఘోరంగా 1504 ఓట్లు (0.80శాతం) మాత్రమే దక్కాయి.
- డోన్‌లో 2537ఓట్లు(1.46శాతం).. మంత్రాలయంలో 1394(0.87శాతం) ఓట్లు పోలయ్యాయి.
- దీన్నిబట్టి చూస్తే బలిజల ఓటు బ్యాంకు బలంగా ఉన్న నియోజకవర్గాల్లో కూడా జనసేనకు ఏమాత్రం ఆదరణ లేదనేది స్పష్టమైంది.
- ఈ నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీస్థానాల పరిధిలో వైఎస్సార్‌సీపీ తిరుగులేని మెజార్టీ సాధించింది.
- 55–60శాతం ఓట్లు వైఎస్సార్‌సీపీకి వచ్చాయి. ఈ క్రమంలో ఇంత బలమైన వైఎస్సార్‌సీపీని ఢీకొట్టలేమని జనసేనతో పాటు జనసేనానికి కూడా తెలుసు.
- పదేళ్లుగా స్థిరత్వం, లక్ష్యం లేని రాజకీయం చేస్తున్న పవన్‌కళ్యాణ్ రానున్న సార్వత్రిక పోరులో ఒంటరిగా పోటీ చేస్తే 2019 కంటే ఘోరమైన ఫలితాలు వస్తాయని ఇప్పటికే అర్థమైంది.
- కలిసి పోటీ చేస్తామని గురువారం ప్రకటించినా, ప్రజలందరూ మొదటి నుంచి టీడీపీ, జనసేనను ఒకే పార్టీగా చేస్తున్నారు.

ప్రత్యామ్నాయం తప్పనట్లే..

వాస్తవానికి 14చోట్ల పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా జనసేనకు లేరు. 'బ్రో' సినిమా నిర్మాత, బీజేపీ నేత టీజీ వెంకటేశ్ బంధువు టీజీ విశ్వప్రసాద్ మాత్రమే ఆదోని బరిలోకి దిగే యోచనలో ఉన్నారు. ఆర్థికంగా బలంగా ఉండటం, గత ఎన్నికల్లో ఆదోనిలో అత్యధికంగా జనసేనకు 11,836(7.54శాతం) ఓట్లు రావడంతో జనసేన బరిలో టీజీ విశ్వప్రసాద్ బరిలో ఉండే అవకాశం ఉంది. ఇదే జరిగితే మీనాక్షినాయుడు కుటుంబం సీటు వదులుకోవల్సిందే. మరో వైపు భూమా అఖిలప్రియ, బ్రహ్మానందరెడ్డి మధ్య విభేదాలు ఉన్నాయి. ఈక్రమంలో ఆళ్లగడ్డ, నంద్యాల సీట్లలో కూడా ఓ సీటును జనసేన ఆశించే పరిస్థితి ఉంది. దీంతో టీడీపీ నేతల్లో కూడా గుబులు మొదలైంది. పొత్తులో భాగంగా జనసేనకు టిక్కెట్లు ఇస్తే తమ పరిస్థితి ఏంటని ఆలోచలో పలువురు టీడీపీ నేతలు ఉన్నారు. ఇదే క్రమంలో మనస్సాక్షికి విరుద్ధంగా టీడీపీ జెండా మోసి చంద్రబాబు కోసం పనిచేయాల్సిన పరిస్థితి రావడంతో జనసేనలో ఉంటే రాజకీయ భవిష్యత్తు ఉండదని ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ప్రస్తుతం జనసేన ఎన్‌డీఏలో కొనసాగుతోంది. అలాంటిది ఎన్‌డీఏలో లేని టీడీపీతో పవన్ జత కట్టడం బీజేపీ శ్రేణులను కూడా గందరగోళానికి గురిచేస్తోంది. మూడు జెండాల తికమకలో జన సైనికులు పిచ్చెక్కిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీలో కొనసాగడం కంటే పక్కకు తప్పుకోవడమే మంచిదనే ఆలోచనలో ఉన్నారు.

విశేష 'స్పందన'



ఓర్వకల్లులో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సృజన

ఓర్వకల్లు: తొలిసారిగా మండల కేంద్రమైన ఓర్వకల్లులో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి 'జగనన్నకు చెబుదాం–స్పందన' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు భారీగా తరలివచ్చి స్థానిక జీవేశ్వరస్వామి కల్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, వివిధ శాఖల జిల్లా అధికారులకు అర్జీలు సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ.. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్‌మెంట్ అందజేయాలన్నారు. కార్యాలయాలకు అర్జీదారులను పిలిపించి సమస్యలకు సంతృప్తిస్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. సమస్యలను నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. కురబలకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని, గొర్రెల కార్పొరేషన్ నుంచి రూ.10 లక్షల రుణాలు మంజూరు చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు అల్లబాబు కలెక్టర్‌కు విన్నవించారు. నన్నూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 3 ఎకరాల భూమిని పొరపాటున ఇతరుల పేరుమీద ఆన్‌లైన్ చేశారని, దానిని సరిచేయాలని గ్రామానికి చెందిన ఎం.సంజీవకుమార్ కోరారు. నన్నూరు నుంచి ఉయ్యాలవాడ వరకు ఉన్న బీటీ రోడ్డును వెడల్పు చేయాలని లొద్దిపల్లె గ్రామస్తులు విన్నవించారు. స్పందన కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, ఎంపీపీ తిప్పన్న, డీపీఓ నాగరాజునాయుడు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ అమరనాథ్‌రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ శివనాగప్రసాద్ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

15వ రోజు 426 మంది ఎంపిక



ఎస్‌ఐ అభ్యర్థుల వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేస్తున్న పోలీసు సిబ్బంది

కర్నూలు: రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్‌ఐ అభ్యర్థులకు నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల్లో 15వ రోజు గురువారం 426 మంది అర్హత సాధించి మెయిన్స్ పరీక్షకు ఎంపికయ్యారు. కర్నూలు ఏపీఎస్పీ రెండో బెటాలియన్‌లో కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. గురువారం 800 మందిని ఆహ్వానించగా 630 మంది హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్ల పరిశీలన తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతీ కొలతను నిర్వహించారు. అనంతరం వారందరికీ శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించగా 1600 పరుగులో 505, 100 మీటర్ల పరుగులో 344 మంది, లాంగ్‌జంప్‌లో 407 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం అన్ని ఈవెంట్లలోనూ 426 మంది అర్హత సాధించారు. ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు 15వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి.

నేడు ఉద్యోగులకు ప్రత్యేక స్పందన

కర్నూలు(సెంట్రల్): కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఉద్యోగుల కోసం శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(అర్బన్): నంద్యాల జిల్లా డోన్‌లో కొత్తగా ప్రారంభించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం(బాలురు)లో 6వ తరగతి(ఇంగ్లిష్ మీడియం) ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సాంఘిక గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి కర్నూలు జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఐ.శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. 80 సీట్లకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కులాలకు రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 15వ తేదీ నుంచి డోన్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో దరఖాస్తులు తీసుకొని ఈ నెల 22వ తేదిలోగా పూర్తి చేసి అందించాలన్నారు. ప్రవేశాలకు సంబంధించి కర్నూలులోని(దిన్నెదేవరపాడు) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో ఈ నెల 24న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.5.07 కోట్లు



శ్రీశైలం టెంపుల్: శ్రీశైలం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయాల హుండీలను గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈఓ మాట్లాడుతూ 34 రోజులకు సంబంధించి స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాల హుండీల ద్వారా రూ.5,07,46,508 లభించిందన్నారు. అలాగే 324 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారం, 10 కేజీల 50 గ్రాముల వెండితో పాటు విదేశీ కరెన్సీ కూడా లెక్కింపులో లభించాయన్నారు. లెక్కింపులో దేవస్థానం అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు, శివసేవకులు పాల్గొన్నారు.

ఏపీఈఏపీ సెట్ తుది కౌన్సెలింగ్ ప్రారంభం

కర్నూలు సిటీ: ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీఈఏపీసెట్) ఎంపీసీ స్ట్రీమ్ తుది కౌన్సెలింగ్ ప్రక్రియ గురువారం నుంచి మొదలైంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 12 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా మొదటి విడత కౌన్సెలింగ్‌లో 4,643 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా ఆయా కాలేజీల్లో 1,200 సీట్లు భర్తీ కావాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం శుక్రవారంతో ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించే గడువు ముగియనుంది. శనివారం వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేస్తారు. ఈనెల 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. ఇచ్చిన వెబ్ ఆప్షన్స్‌కు సైతం అదే రోజుకు గడువు ముగియనుంది. ఈ నెల 21న సీట్లు కేటాయింపు చేసి, 22 నుంచి 25 లోపు సీటు పొందిన కాలేజీల్లోకి వెళ్లి రిపోర్ట్ చేసుకోవాల్సి ఉంటుంది.

డీసీసీబీ ద్వారా విద్యారుణాలు



జాబిల్లి డిపాజిట్ స్కీమ్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయమనోహరి

కర్నూలు(అగ్రికల్చర్): ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి విద్యా రుణాలు(ఎడ్యుకేషన్ లోన్స్) పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి తెలిపారు. ఈ రుణాలు గరిష్టంగా రూ.40 లక్షల వరకు ఇచ్చే అవకాశం ఉందన్నారు. గురువారం జిల్లా సహకార కేంద్రబ్యాంకులో చైర్‌పర్సన్ సీఈఓ పి.రామాంజనేయులు, సీనియర్ అధికారులతో కలసి జాబిల్లి డిపాజిట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్‌పర్సన్ మట్లాడుతూ 728 రోజులకు చేసే డిపాజిట్‌లపై సీనియర్ సిటిజన్‌లకు 8 శాతం(ఎఫెక్టివ్ రేట్ 8.57 శాతం), ఇతరులకు 7.50 శాతం (ఎఫెక్టివ్ రేట్ 8.02 శాతం) లభిస్తుందన్నారు. ఈ పథకం ఈ నెల 15 నుంచి 30 వరకు మాత్రమే అమలులో ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీతో డీసీసీబీ పెద్ద ఎత్తున రుణాలు ఇస్తోందన్నారు. రూ.3 లక్షల వరకు 7 శాతం, రూ.3 నుంచి రూ.5 లక్షల వరకు 8 శాతం వడ్డీతో ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా రుణాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం బ్యాంకు టర్నోవర్ రూ.3,700 కోట్లు ఉందని, 2024 మార్చి చివరి నాటికి రూ.4,500 కోట్లకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సీమ సుధాకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వరమ్మ, మూలింటి రాఘవేంద్ర, డీసీసీబీ డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్‌కుమార్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 30 నుంచి విజిలెన్స్ వారోత్సవాలు

కర్నూలు (సెంట్రల్): అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5 వరకు విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహించాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన విజయవాడ నుంచి వివిధ అంశాలపై కలెక్టర్లు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తయిన ప్రాధాన్యత భవనాలను సెప్టెంబర్ 15వ తేదీన ఇంజినీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంబంధిత శాఖల అధికారులకు అప్పగించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, డీఆర్వో మధుసూదన్ రావు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం

ఆదోనిఅర్బన్: ప్రతి ఒక్కరూ సామరస్యంగా వ్యవహరించి గణేశ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్పీ కృష్ణకాంత్ పిలుపునిచ్చారు. డీఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో గురువారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్పీతోపాటు ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, తహసీల్దార్ వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీఓ గీ తావాణి, అన్నిశాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల18 నుంచి గణేశ్ వేడుకలు ప్రారంభం కానున్నాయని, ఉత్సవ కమిటీ సభ్యులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 22న నిమజ్జనోత్సవం ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ వారికి సహకరించాలన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమా ర్ మాట్లాడుతూ.. ప్రతి మండపం వద్ద అగ్ని ప్రమా దం జరగకుండా నీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కునిగిరి నీలకంఠ, హెగ్గటి ప్రతాప్, దేవిశెట్టి ప్రకాష్, సాయిప్రసాద్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణకాంత్

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



లక్కసాగరం వద్ద పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన, జేసీమౌర్య, ఎమ్మెల్యే శ్రీదేవి, అధికారులు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన

కృష్ణగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19వ తేదీన కృష్ణగిరి మండలానికి రానున్నారని, సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన ఆదేశించారు. లక్కసాగరం సమీపాన చెరువులకు నీరు మళ్లించే పథకం వద్ద ఏర్పాట్లను జేసీ నారపురెడ్డి మౌర్య, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవితో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 19వ తేదీన 74 చెరువులకు నీరు మళ్లించే పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. గతంలో 68 చెరువులకు రూపకల్పన చేయగా ఇప్పుడు కొత్తగా డోన్ నియోజకవర్గానికి సంబంధించి ఆరు చెరువులను ఇందులో చేర్చామన్నారు. పైలాన్ ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్‌కు సంబంధించి మూడు స్థలాలను గుర్తించామని, వీటిని మరో మారు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నంద్యాల జిల్లా డోన్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్, కృష్ణగిరి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జిల్లా వైద్య, విద్యుత్ అధికారులు రామగిడ్డయ్య, ఉమాపతి, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేష్, ఇరిగేషన్ ఈఈలు నారాయణరెడ్డి, శైలేశ్వర్‌రెడ్డి, డీఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ 'ఆరోగ్య సురక్ష'

- నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'కు శ్రీకారం
- ఇంటింటా వలంటీర్లు సర్వే
- అనంతరం ఏఎన్‌ఎంలు, సీహెచ్‌ఓలచే ఆరోగ్య వివరాల సేకరణ
- 30 నుంచి విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో వైద్యశిబిరాలు
- నలుగురు వైద్యులచే పరీక్షలు, చికిత్స
- మెరుగైన వైద్యం కోసం బోధన ఆసుపత్రికి, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా, వారికి మెరుగైన వైద్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా ఇంటింటికీ వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది వెళ్లి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించి, వారికి అవసరమైన వైద్యసహాయాన్ని వైద్యశిబిరాల ద్వారా అందించనున్నారు.

కర్నూలు(హాస్పిటల్): రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తోంది. ఇప్పటికే గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్స్ ద్వారా ప్రజలు ఊళ్లోనే వైద్యం అందుకునే వెసలుబాటు కల్పించింది. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి వైద్యులు ఇంటికే వచ్చి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. వైఎస్ఆర్ కంటి వెలుగు ద్వారా దృష్టిలోపాలను సరిచేస్తోంది. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్క రూపాయి ఖర్చులేకుండా పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అందుతోంది. గర్భిణి అయిన మొదటి రోజు నుంచి సుఖ ప్రసవం అయ్యేంత వరకు మంచి వైద్యం అందిస్తున్నారు. 102, 104, 108 వాహనాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష అనే మరో బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముందుగా 15 రోజుల పాటు వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సురక్ష బ్రోచర్లు ఇచ్చి కార్యక్రమం గురించి వివరిస్తారు. ఇప్పటికే ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు ఉన్న వారి సెల్‌ఫోన్‌లో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి అందులో వివరాలు వారికి తెలిసేలా, వాటిని ఏ సమయంలో ఎలా ఉపయోగించుకోవాలో వివరిస్తారు. అనంతరం మరుసటి రోజు నుంచి ఏఎన్‌ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు(ఎంఎల్‌హెచ్‌పీ) ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఉన్న వ్యాధుల గురించి తెలుసుకుంటారు. వాటిని ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేసుకుని 30వ తేదీ నుంచి నిర్వహించే వైద్యశిబిరాలకు రావాలని సూచిస్తారు. వైద్యశిబిరాల్లో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులు, ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు.. వ్యాధులున్న వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. మెరుగైన వైద్యం అవసరమైతే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలతో పాటు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తారు.



వైద్యసిబ్బందికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసే విధానం వివరిస్తున్న ఆర్‌బీఎస్‌కే కో ఆర్డినేటర్

ముమ్మరంగా ఏర్పాట్లు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు వంటీర్లను సమాయత్తం చేయడంతో పాటు 425 మంది ఏఎన్‌ఎంలు, 420 మంది కమ్యూనిటీ ఆఫీసర్లకు ప్రత్యేక సూచనలు, సలహాలు అందజేసింది జిల్లాలోని 1,420 విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు, 28 అర్బన్ హెల్త్ సెంటర్లలో 30వ తేదీ నుంచి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తోంది. వైద్యశిబిరాల్లో వైద్యసేవలు అందించేందుకు గాను పీహెచ్‌సీ, యుపీహెచ్‌సీ వైద్యులతో పాటు సీహెచ్‌సీలు, నెట్‌వర్క్ ఆసుపత్రులు, బోధనాసుపత్రుల వైద్యులను ఉపయోగించుకోనుంది. ప్రతి వైద్యశిబిరంలో ఇద్దరు ఎంబీబీఎస్, ఇద్దరు స్పెషలిస్టు వైద్యులను నియమించేలా చర్యలు తీసుకున్నారు. ఆయా వైద్యశిబిరాలకు 104 వాహనంలో వైద్యసిబ్బంది వెళ్లి చికిత్స కోసం వచ్చిన వారి వ్యాధి లక్షణాలను బట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నారు. ఇందుకోసం 14 రకాల వైద్యపరీక్షలు, 105 రకాల మందులను అందజేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసే ప్రాంతాలకు అవసరమైన మందులను సైతం పంపించేందుకు డ్రగ్‌స్టోర్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి.



అధికారులతో ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్షిస్తున్న రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి

పేద ప్రజలకు ఎంతో మేలు



చాలా మంది వ్యాధులు వచ్చినా ఆసుపత్రికి వెళ్లలేక, వెళ్లే ఆర్థిక స్థోమత లేక ఇంటి వద్దే ఉంటున్నారు. ఇలాంటి వారికి వ్యాధి ఎక్కువై కొన్నిసార్లు విషమించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చాలా మందికి బీపీ, షుగర్, గుండెజబ్బులున్నట్లు తెలియదు. ఇలాంటి కార్యక్రమం ద్వారా వారికి వైద్యపరీక్షలు నిర్వహించి, వ్యాధులుంటే మెరుగైన వైద్యం తీసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా ప్లాన్ చేసిన మంచి కార్యక్రమం ఇది.

–డాక్టర్ బి. రామగిడ్డయ్య, డీఎంహెచ్‌వో, కర్నూలు

క్లుప్తంగా

పీఏసీఎస్‌లకు నానో ఎరువులు

కర్నూలు(అగ్రికల్చర్): మార్క్‌ఫెడ్ ద్వారా పీఏసీఎస్‌లకు (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు), ప్రైవేటు డీలర్లకు నానో ఎరువులు సరఫరా చేస్తామని ఇఫ్కో ఎరువుల కంపెనీ జనరల్ మేనేజర్ ఎం.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం జిల్లా సహకార కేంద్రబ్యాంకు సమావేశ మందిరంలో డీసీసీబీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి అధ్యక్షతన నానో ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 500 మి.లీ నానో లిక్విడ్ యూరియా 45 కిలోల యూరియా గుళికలకు , అలాగే 500 మి.మీ నానో డీఏపీ 50 కిలోల డీఏపీ గుళికలకు సమానమవుతుందన్నారు. ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ శ్రీ. దర్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రాజు, ఇఫ్కో జిల్లా మార్కెటింగ్ మేనేజర్ మహేష్ పాల్గొన్నారు.

జిల్లాకు అదనంగా 53,444 క్వింటాళ్ల శనగ విత్తనాలు

కర్నూలు(అగ్రికల్చర్): ముందస్తు రబీ కోసం జిల్లాకు అదనంగా 53,444 క్వింటాళ్ల శనగ విత్తనాలు కేటాయించాలని జిల్లా వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి గురువారం ప్రతిపాదనలు పంపింది. ఖరీఫ్‌లో వర్షాలు ఆలస్యం కావడంతో 67,187 హెక్టార్ల నల్లరేగడి నేలల్లో పత్తి సాగు కాలేదు. ఈ భూముల్లో ముందస్తుగా శనగ వేసుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. మొదట జిల్లాకు 13,650 క్వింటాళ్ల జేజీ–11 శనగ విత్తనాలు కేటాయించారు. వీటికి అదనంగా 53,444 క్వింటాళ్ల విత్తనాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మొత్తంగా ముందస్తు రబీ, రబీ కోసం జిల్లాకు 67,094 క్వింటాళ్ల విత్తనాలు రానున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి తెలిపారు. ఒకటి, రెండు రోజుల్లోనే రిజిస్ట్రేషన్‌లు మొదలు అవుతాయని పేర్కొన్నారు.


సాక్షి ఉద్యోగ అవకాశాలు

WE ARE HIRING
• SALES MANAGER-1
• SALES EXECUTIVE-2
Candidates can contact
NAVATA AUTOMOTIVES
✆ 9246494959
✆ 8142224477

కావలెను
అమరాన్ బ్యాటరీ షోరూం
నందు పనిచేయుటకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
(1) బ్యాటరీ సర్వీస్ మరియు డెలివరి బాయ్స్ కావలెను.
అర్హత : ITI, Inter, Tenth Pass or Fail
(2) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను.
అర్హత : Any Degree/ Experience వారికి ప్రాధాన్యత
(3) అకౌంటెంట్ కావలెను
అర్హత : Any Degree with Tally
APEX SERVICE & TRADING COMPANY
45/142-26E-11-C, Venus Colony, Venkata Ramana Colony Road, KURNOOL - 518003. A.P.
Cell: 98490 01361, 94401 11588

WANTED
CALL CENTRE / TELE CALLER
Q: Degree or B.Sc. Agriculture
Salary 7,000 to 12,000 + Incentives
MOHAN TRADERS
Adoni.
Cell: 9493636363

ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు



భారతీయ నైపుణ్యాన్ని జగతికి చాటిన మేధా సంపన్నులు. బహుళార్థసాధక ప్రాజెక్టు నిర్మాణ సృష్టికర్త విశ్వవిఖ్యాత ఇంజనీరు విశ్వేశ్వరయ్య గారి జయంతి శుభ వేడుకలు జరుపుకొనే ఇంజనీర్లు అందరికీ శుభాకాంక్షలు. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయుటకు సహకరిస్తున్న ఇంజనీర్లందరికి ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు.

శ్రీ నాగరాజు SE | శ్రీ శ్రీధరరెడ్డి SE

రోడ్లు & భవనాల శాఖ, కర్నూలు మరియు నంద్యాల జిల్లా

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్
ప్రాంతీయ కార్యాలయం: కర్నూలు, బ్రాంచ్: ఉరుకుంద

ఫార్మాట్-ఎ2 తేది: 13-09-2023

అనుబంధం IV - A
(రూల్-8(6)కి నిబంధన చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కి నిబంధనలో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేయించబడింది అది M/s శ్రీ కృష్ణ స్టోన్ మాన్యుమెంట్స్ ఇండస్ట్రీ, ప్రొప్రైటర్: వడ్డె బాలరాజు (రుణగ్రహీత) మరియు శ్రీ బుక్కా సురేష్ (గ్యారంటార్) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి పడిన షెడ్యూలు వడ్డీతో పాటు 03-01-2022 నాటికి రూ. 20,95,062/- (ఇరవై లక్షల తొంభై ఐదు వేల అరవై రెండు రూపాయలు మాత్రమే) లను రాబట్టుకొనుట కోసం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముంటే అదే" ప్రాతిపదికన 18-10-2023న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్ (లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర రూ. 47,00,000/- (నలభై ఏడు లక్షల రూపాయలు మాత్రమే) మరియు బయానా రూ. 4,70,000/- (నాలుగు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరణ: కర్నూలు జిల్లా, కౌతాళం మండలం, నదిచాగి గ్రామం సర్వే నెం. 84బిలో ఉన్న ఎ. 1.57 సెంట్లు లేదా 7598.80 చ.గ.ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి. **సరిహద్దులు : తూర్పు:** రోడ్డు, **పడమర:** శ్రీ మహదేవప్ప భూమి, **ఉత్తరం:** శ్రీ బేగరి రామలింగప్ప భూమి **దక్షిణం:** బసయ్య స్వామి సిద్దప్ప మటం భూమి

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ www.apgb.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

ప్రదేశం: కర్నూలు
తేది: 13-09-2023
సం/- అధీకృత అధికారి, (పి.వెంకటరమణ) రీజినల్ మేనేజర్

చిరునవ్వుల వడ్డింపు

అమ్మ చేతి వంట ఎంతో కమ్మగా ఉంటుంది. అక్కాచెల్లెళ్లు చిరునవ్వుతో వడ్డిస్తుంటే ఇంకో ముద్ద ఎక్కువ తినాలనిపిస్తుంది. మాట కలిపి యోగక్షేమాలు తెలుసుకుంటే ఆకలి సగం తీరిపోతుంది. ఇదంతా ఇంట్లో పరిస్థితి. ఇప్పుడు విద్య, ఉద్యోగం, వ్యాపారం ఇతరత్రా వ్యాపకాలతో బయటి ప్రాంతాలకు తిరగడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో ఎక్కడైనా భోజనం చేద్దామంటే ప్లాస్టిక్ నవ్వులు స్వాగతం పలుకుతుంటే, టేబుల్ మీద వచ్చి వాలిపోయే ప్లేట్‌లో ఐదు వేళ్లు పెట్టామా, ఆకలి తీర్చుకున్నామా? అన్నట్లుగా ముగుస్తుంది భోజనం. అయితే ఇప్పుడిప్పుడే హోటళ్లలో ఆప్యాయత స్వాగతం పలుకుతోంది.. ఇంటి వాతావరణం కళ్లకు కడుతుంది. వ్యాపార సూత్రమే అయినా, కడుపు నిండా తిన్న సంతృప్తి మిగులుతోంది.

– సాక్షి కర్నూలు డెస్క్



ఉపాధి బాట.. ఆప్యాయత కలబోత

- హోటల్ రంగంలో నూతన ఒరవడి
- సర్వర్లుగా ఒడిశా, మణిపూర్ మహిళలు
- భాష రాకపోయినా కుటుంబ సభ్యులుగా ఆహ్వానం
- సొంత రాష్ట్రంలో అనుకూలించని ఆర్థిక పరిస్థితులు
- రాష్ట్రాలు దాటి ఏళ్లతరబడి ఇక్కడే సేవలు
- ఇక్కడి ప్రజలతో మమేకమై జీవనం

హోటల్ వ్యాపారం వేగంగా విస్తరిస్తోంది. ఉరుకులు పరుగుల జీవితంతో పాటు ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగం చేస్తుండటంతో వంట చేసుకునే పరిస్థితి దాదాపుగా ఉండటం లేదు. ఇక విద్య, వ్యాపారాల పరంగా కూడా ఉమ్మడి జిల్లా వేగంగా అభివృద్ధి సాధిస్తోంది. పరిశ్రమల ఏర్పాటు ఊపందుకుంటున్న నేపథ్యంలో బయటి ప్రాంతాల నుంచి రాకపోకలు అధికమయ్యాయి. కర్నూలు, నంద్యాల, డోన్, ఆదోని తదితర ప్రాంతాల్లో సరికొత్త హోటళ్లు ఏర్పాటవుతున్నాయి. ముఖ్యంగా కర్నూలు, నంద్యాల మీదుగా జాతీయ రహదారులు వెళ్తుండటంతో శివారు ప్రాంతాల్లో గత రెండేళ్లలోనే పదుల సంఖ్యలో పెద్ద హోటళ్లు స్వాగతం పలుకుతున్నాయి. అయితే భోజన ప్రియులను ఆకట్టుకునేందుకు హోటళ్లను ముస్తాబు చేస్తున్న తరహాలోనే, వచ్చిన అతిథులకు సంతృప్తి కలిగించే విధంగా ఇంటి వాతావరణం కనిపించేలా వ్యాపారులు జాగ్రత్తపడుతున్నారు. ఇందులో భాగంగానే మహిళలచే భోజనం వడ్డించే ఏర్పాట్లు చేయడం ఇటీవల కాలంలో అధికమైంది.



మంచి జీతంతోపాటు వసతి

మా నాన్న కూలి పనులు చేస్తుంటారు. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో ఇంటర్ పూర్తికాగానే వివాహం చేశారు. భర్త మనీంద్ర సహకారంతో డిప్లమా ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్ చేశాను. రెండు సంవత్సరాలుగా భర్తతో పాటు ఇక్కడ పని చేస్తున్నా. మంచి జీతంతో పాటు వసతి కూడా కల్పిస్తున్నారు. అతిథులకు చిరునవ్వుతో పలకరించి వారికి ఇష్టమైన ఆహారాన్ని అందజేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుంది.

– సుప్రభాత్, సర్వర్, కిచెన్ గార్డెన్ హోటల్, నంద్యాల

బయటి రాష్ట్రాల మహిళలకు ఉపాధి

ఇప్పటి వరకు హోటల్ వ్యాపారాలను చూస్తే స్థానిక మహిళలకు ఉపాధి కల్పిస్తున్నా ఎక్కువగా సెలవులు తీసుకోవడం, సమయానికి రాకపోవడం ఇతరత్రా కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో అధిక శాతం వ్యాపారులు బయటి రాష్ట్రాలకు చెందిన మహిళలు, యువతులకు ఉపాధి కల్పించేందుకు ఇష్టపడుతున్నారు. ఇందులో భాగంగానే ఒడిశా, మణిపూర్ నుంచి అధిక శాతం ఇక్కడికి వస్తున్నారు. దాదాపు నాలుగైదేళ్లుగా వీళ్ల ఇక్కడి హోటళ్లలో తమ సేవలు అందిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో బయటి రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడి సుమారు 200 మందికి పైనే ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి హోటళ్లలో సేవలు అందిస్తున్న సర్వర్లకు భాష రాకపోయినా వచ్చిన అతిథులకు చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులను చూసుకున్నట్లుగానే ఎంతో ప్రేమగా వడ్డిస్తుండటంతో మర్చిపోలేని అనుభూతి మిగులుతోంది.

ఆర్థిక పరిస్థితులు అనుకూలించక..

వేల కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న వీళ్ల కుటుంబ నేపథ్యంలో చాలా దీనంగా ఉంటోంది. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక కుటుంబ సభ్యులకు దూరంగా ఇక్కడికి వస్తున్నట్లు తెలుస్తోంది. కుటుంబంలో ఐదారుగురు సభ్యులు ఉండటంతో అందరూ కష్టపడితే కానీ పూట గడవని పరిస్థితి. ఈ నేపథ్యంలో అమ్మాయిలు ఎంతో ఆత్మస్థైర్యంతో ఇక్కడికి వచ్చి బాధను దిగమింగి అతిథులను ఆప్యాయంగా పలకరిస్తున్నారు.

పరిస్థితులను అవగాహన చేసుకుంటూ..

కొత్త ప్రాంతానికి వచ్చినప్పటికీ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేయడంతో వీళ్లు ఇక్కడి పరిస్థితులను అవగాహన చేసుకొని ముందుకెళ్తున్నారు. నేషనల్ హైవేలో ఉన్న హోటళ్లు కావడంతో వివిధ రాష్ట్రాల ప్రజలు వస్తుంటారు. ఈనేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న మహిళలు, యువతులు బహుబాషా పరిజ్ఞానాన్ని పెంచుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది తెలుగును నేర్చుకోవడంతో పని సులువు అవుతోంది. ఇంట్లో కుటుంబ సభ్యులుగానే మాట్లాడుతుండటంతో అక్కాచెల్లెళ్లు, అమ్మలు వడ్డించిన అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.

ఇక్కడి ప్రజలతో మమేకం

ఒడిశాలో ఒడియా, మణిపూర్‌లో మేతి భాష మాట్లాడుతుంటారు. అలాంటిది ఇక్కడి వచ్చిన తర్వాత వీళ్లు మొదట తమ భాషకు దగ్గరగా ఉంటున్న హిందీలో మాట్లాడుతూ పనిలో ఎలాంటి అవాంతరం లేకుండా చూసుకుంటున్నారు. అయితే వీళ్లు ఉండేందుకు హోటల్‌కు సమీపంలోనే గదులు అద్దెకు తీసుకుంటున్నారు. ఈ సౌకర్యం కూడా యజమానులే కల్పిస్తున్నారు. అయితే చుట్టుపక్క నివాసితులతో కలిసిమెలిసి జీవనం సాగిస్తుండటంతో పరిస్థితులను అవగాహన చేసుకోవడంతో పాటు తెలుగును ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగానే చూస్తాం

ఆర్థిక సమస్యలతో నా చదువు పదో తరగతితోనే నిలిచిపోయింది. మేము ఐదుగురు అక్కాచెల్లెళ్లం. ఇద్దరికి వివాహమైంది. హోటల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ తీసుకున్నా. తెలిసిన వాళ్ల ద్వారా ఇక్కడ ఉద్యోగం ఉండటంతో వచ్చాను. అతిథులు కడుపు నిండా భోజనం తింటే చాలా సంతోషం అనిపిస్తుంది. ఇంట్లో కుటుంబ సభ్యులుగానే ఇక్కడికి వచ్చే వాళ్లను చూసుకుంటాం.

– సంజిత, సర్వర్, హెచ్8 హోటల్, కర్నూలు

నెలల తరబడి ఇక్కడే..

ఇక్కడ హోటళ్లలో పనిచేసేందుకు వచ్చే మహిళలు కొందరు కుటుంబ సమేతంగా వచ్చి ఉంటున్నారు. మరికొందరు యువతులు ఆరు నెలలు, సంవత్సరం పాటు ఇక్కడ ఉంటూ.. నెల రోజుల పాటు సెలవులో సొంతూళ్లకు వెళ్లి వస్తున్నారు. వీరికి జీతంతో పాటు వసతి, భోజన సౌకర్యం కూడా కల్పిస్తుండటంతో ఈ రోజు పనివాళ్లు ఎవరు వస్తారో, ఎవరు రారో అనే ఆలోచన యజమానులకు ఉండటం లేదు.

చేస్తున్న పనిలో సంతృప్తి



హోటళ్లలో పనిచేస్తున్న వారిలో ఎక్కువగా ఒడిశా నుంచి వచ్చిన వాళ్లే. మా నాన్న డీఆర్‌డీఓలో పని చేస్తున్నారు. అమ్మ గృహిణి. నేను డిగ్రీ పూర్తి చేసి ఇక్కడ నాలుగేళ్లుగా పనిచేస్తున్నా. ఏ ఉద్యోగం, ఎక్కడ పని చేస్తున్నామని కాకుండా ఎంత సంతృప్తి మిగిలిందనేది ముఖ్యం. భోజనం చేసిన వాళ్లు సంతోషంగా బయటకు వెళ్లినప్పుడే మా ముఖంలో చిరునవ్వు కనిపిస్తుంది. – ప్రీతమ్, సీనియర్ సర్వర్, కర్నూలు

బడికి వెళ్లలేక కిడ్నాప్ నాటకం

- బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు

ఆదోనిఅర్బన్: బడికి వెళ్లేందుకు ఇష్టం లేక ఓ విద్యార్థి కిడ్నాప్ నాటకమాడాడు. దీంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చి పోలీసులు ఇంటికి పంపారు. ఆదోని పట్టణం కుమ్మరివీధికి చెందిన మహబూబ్‌బాషా, షబానా దంపతుల కుమారుడు అమాన్ ఓ ప్రయివేట్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం బాలుడికి తల్లి రూ.20 ఇచ్చి పాల ప్యాకెట్ తీసుకురావాలని చెప్పింది. ఆ బాలుడు అక్కడి నుంచి ఎవరికి చెప్పకుండా ఆడుకోవడానికి గ్రౌండ్‌కు వెళ్లాడు. తిరిగి సాయంత్రం అమరావతినగర్‌లో ఉన్న అమ్మమ్మ ఇంటికి చేరుకున్నాడు. ఉదయం వెళ్లిన బాలుడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు అంతటా వెతికారు. సాయంత్రం బాలుడి అమ్మమ్మ ఇంటి నుంచి ఫోన్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. గ్రౌండ్‌కు వెళ్లి ఆడుకున్నానని చెబితే కొడతారని బాలుడు కిడ్నాప్ నాటకం ఆడాడు. పాల ప్యాకెట్ తీసుకుంటుండగా ఎవరో ఆటోలో గోనెసంచెలో తనను తీసుకొని పోయి సాయంత్రం వరకు తిప్పి అమరావతినగర్‌లో విడిచిపెట్టారని తెలిపారు. అక్కడి నుంచి అమ్మమ్మ ఇంటికి చేరుకున్నానని కట్టుకథ అల్లాడు. సోషల్ మీడియాలో ఈ కథనం హల్‌చల్ చేసింది. వెంటనే గురువారం ఉదయం ఆ బాలుడిని వారి తల్లిదండ్రులను వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి సీఐ విక్రమసింహా విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఆ బాలుడు ఎక్కడికి వెళ్లాడో పరిశీలించారు. అయితే ఎక్కడా ఆటోలో ఆ బాలుడు వెళ్లినట్లు సీసీ కెమెరాలో రికార్డు కాలేదు. బాలుడికి సీఐ కౌన్సెలింగ్ ఇవ్వగా తాను బడికి వెళ్లేందుకు ఇష్టం లేక కిడ్నాప్ అయినట్లు చెప్పాడు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో సెల్‌ఫోన్‌లను అలవాటు చేయవద్దన్నారు. ఎక్కువగా చదువుపై ఒత్తిడి కూడా తీసుకురావొద్దని, వారికి ఇష్టమైనది ఏదో తెలుసుకుని ప్రోత్సహించాలన్నారు.



బాలుడికి కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ విక్రమసింహా

చట్టానికి ఎవరూ అతీతులు కారు

- చంద్రబాబు అరెస్ట్ సక్రమమే
- చర్చాగోష్టిలో సీనియర్ న్యాయవాదులు, మేధావులు

కర్నూలు(అర్బన్): చట్టానికి ఎవరూ అతీతులు కారని, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం సక్రమమే అని పలువురు సీనియర్ న్యాయవాదులు, మేధావులు అభిప్రాయపడ్డారు. గురువారం సాయంత్రం స్థానిక ఓ హోటల్ సమావేశ భవనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత ఎం సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన ' చంద్రబాబు అరెస్ట్ సక్రమమా? అక్రమమా?.. 24 కేసుల్లో అరెస్ట్ కాకుండా స్టేలు తెచ్చుకున్న చంద్రబాబు చట్టాలకు అతీతుడా ' అనే అంశంపై చర్చా గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సువర్ణారెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఓంకార్, సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మద్దయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ ఆచారి, బత్తుల లక్ష్మీకాంతయ్య, రిటైర్డు తహసీల్దార్లు సీబీ అజయ్‌కుమార్, రోషన్‌ఆలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.. లక్షల కోట్లు దోచుకున్న ఆర్థిక ఉగ్రవాది, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆరోపించారు. తన పదవి, అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఇష్టారాజ్యంగా ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని చెప్పారు. ఎన్నో స్కాములు చేసి తనపై అనేక కేసులు నమోదైనప్పటికీ హైకోర్టు, సుప్రీం కోర్టుకు వెళ్లి దాదాపు 24 కేసుల్లో అరెస్టు కాకుండా స్టేలు తెచ్చుకున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సువర్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో రిమాండ్‌లో ఉన్న ఏ ఖైదీకి ఇవ్వనటువంటి అన్ని రకాల సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుకు కల్పిస్తోందని చెప్పారు. చట్టంలో అవకాశం లేని విధంగా హౌస్ అరెస్టు కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఓంకార్ మాట్లాడుతూ.. సీఐడీ పోలీసులు ఎక్కడా నిబంధనలను అతిక్రమించకుండా హుందాగా వ్యవహరించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యూనుస్ బాషా, న్యాయవాదులు శ్రీధర్, ప్రభాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్, చిత్రంలో న్యాయవాదులు, మేధావులు

వీరశైవుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలు

కర్నూలు(హాస్పిటల్): ఉమ్మడి జిల్లాలోని వీరశైవులైన జంగమ, లింగాయతి, గాండ్ల, గౌళి తదితర కులాలకు చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు వీరశైవ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వాహకులు బి.చంద్రశేఖరప్ప, యాగంటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ పురస్కారాలకు ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9885792122, 9493322622 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కర్నూలు(సెంట్రల్): రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డీఆర్వో కె.మధుసూదన్‌రావు హామీ ఇచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో ఆయనను ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.గిరికుమార్‌రెడ్డి, నాగరాజు ఆధ్వర్యంలో పలువురు సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగుల సమస్యలను నేరుగా తనదృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులను సంప్రదించి తగు చర్యలు తీసుకుంటానని డీఆర్వో వారికి హామీ ఇచ్చారు. అన్ని సమయాల్లో తాను అందుబాటులో ఉంటానన్నారు.

కర్నూలు పోలీసులకు సన్మానం

కాజీపేట: అపార్ట్‌మెంట్ల చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకోవడంలో కీలకంగా సహకరించిన కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ సిబ్బందిని వరంగల్లు జిల్లా ఖాజీపేటలో గురువారం సన్మానించారు. సీఐ శంకరయ్య, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, నాగరాజు సన్మానం అందుకున్నారు.

కామాంధుడికి ఐదేళ్ల జైలు

కర్నూలు(లీగల్)/కోవెలకుంట్ల: ఆరేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కామాంధుడికి కర్నూలు పోక్సో న్యాయస్థానం తనదైన రీతిలో బుద్ధి చెప్పింది. ఐదేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించింది. కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన మాతగాళ్ల చంద్ర అనే యువకుడు 2021 డిసెంబర్ 13వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో బాలిక పాఠశాల నుంచి బహిర్భూమి కోసం బయటకు రాగా డబ్బిస్తానని చెప్పి ఇంటికి తీసుకెళ్లాడు. ఇది గమనించిన బాలిక స్నేహితులు దగ్గర్లో ఉన్న బాలిక పెద్దనాన్నకు సమాచారం ఇవ్వగా అతను చంద్ర ఇంటికెళ్లి మందలించి బాలికను తీసుకొచ్చి పాఠశాలకు పంపాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఆరా తీయగా.. తన దుస్తులు ఇప్పి శరీరం తాకినట్లు బాలిక చెప్పింది. దీంతో తల్లిదండ్రులు వెంటనే చంద్ర ఇంటికెళ్లి ప్రశ్నించగా తాగిన మత్తులో వారినే చంపుతానని బెదిరించాడు. దీంతో బాధితులు రేవనూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణలో నిందితుడైన చంద్రపై పలు సెక్షన్ల కింద నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జి.భూపాల్‌రెడ్డి .. ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ.15 వేలు జరిమానా చెల్లించాలని తీర్పు చెప్పారు. జరిమానా మొత్తం బాధితురాలికి ఇవ్వాలని ఆదేశించారు. ప్రాసిక్యూషన్ తరఫున పీపీ వెంకటేశ్వరరెడ్డి వాదించారు.



శిక్షపడిన చంద్రతో పోలీసులు

23న ట్రిపుల్‌ఐటీడీఎం స్నాతకోత్సవం

కర్నూలు సిటీ: జగన్నాథగట్టుపై వెలసిన ట్రిపుల్‌ఐటీడీఎంలో 5వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నామని ఆ సంస్థ డైరెక్టర్ ఆచార్య డీవీఎల్ఎన్ సోమయాజులు, రిజిస్ట్రార్ ఆచార్య గురుమూర్తి తెలిపారు. గురువారం ట్రిపుల్ ఐటీడీఎం సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్నాతకోత్సవానికి ఐఐటీ హైదరబాద్, ఐఐటీ రూర్కీ పాలక మండలి అధ్యక్షులు బీవీఆర్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. భారతీయ సమాచార రూపకల్పన, తయారీ సంస్థ చైర్మన్ ఆచార్య హెచ్.ఏ రంగనాథ్ స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో 45, ఈసీఈలో 37, మెకానికల్‌లో 31 మందికి పట్టాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో 300 సీట్లకుగాను జేఈఈ మెయిన్స్ ద్వారా 271 భర్తీ అయ్యాయని తెలిపారు. ఎంటెక్‌లో 21 మంది, పీహెచ్‌డీలో 19 మంది ప్రవేశాలు పొందారన్నారు. పరిశోధన విద్య విభాగంలో నాలుగేళ్లలో 30 ప్రాజెక్టులు మంజూరు అయ్యాయని, వీటి విలువ రూ.6 నుంచి రూ.6.50 కోట్లు ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న ట్రిపుల్‌ఐటీడీఎం డైరెక్టర్ సోమయాజులు

అక్టోబరు నాటికి అన్ని వసతులు

ట్రిపుల్‌ఐటీడీఎం 2015లో ఏర్పాటైందని, మొదట్లో రూ.256 కోట్లతో పనులు మొదలు పెట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 152 ఎకరాల భూమిని కేటాయించారని, ఇందులో 60 ఎకరాలు మాత్రమే ప్రస్తుతం భవన నిర్మాణాలకు వినిగించుకుంటున్నామని పేర్కొన్నారు. మిగిలిన 90 ఎకరాల్లో కొందరు రాత్రి వేళల్లో అక్రమంగా మట్టిని తరలించుకపోతున్నారని, ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకపోయామన్నారు. క్యాంపస్‌లో శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారానికి, రక్షణ గోడ నిర్మాణానికి, హైటెన్షన్ లైన్ మార్పునకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. అక్టోబరు ఆఖరి నాటికి పూర్తి స్థాయిలో సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని స్పష్టం చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

B.Sc. నర్సింగ్ అడ్మిషన్స్
■ఆన్‌లైన్ స్టార్ట్ (18th వరకు), ఓన్లీ గర్ల్స్ కాలేజీలో Govt. సీట్స్ B.Sc., (నర్సింగ్)కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. Q : ఇంటర్ + AP EAPCET లో Any ర్యాంక్. సంప్ర: జి. మురళీ, సెల్ : 9030661651. ATP. [A-2731]

REAL ESTATE

PLOT FOR SALE
■కర్నూలు–నంద్యాల రోడ్ నన్నూరు టోల్‌గేట్ వద్ద 2.75 సెంట్లు కేవలం 12 లక్షలు మాత్రమే. వివరాలకు సంప్ర: 93909 84769, 89195 70306 [L-780980]

■కర్నూలు - నంద్యాల రోడ్, ఓర్వకల్లులో జుడీషియల్ సిటీకి దగ్గరలో ఓపెన్ ప్లాట్లు & కర్నూలు–డోన్ రోడ్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు దగ్గర లో 3 సెంట్ల ప్లాట్లు కలవు. 99638 00314 [L-780981]

HOUSE FOR SALE
■కర్నూలు–నందికొట్కూరు రోడ్ పుల్లయ్య కాలేజి వద్ద మెయిన్ రోడ్ కుడా అప్రూవల్ కల్గిన వెంచర్ ఓపెన్ ప్లాట్లు & ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సం.ప్ర:93909 84769, 89195 70306 [L-780979]

■కల్లూరు ఎస్టేట్, ఉమామహేశ్వరి నగర్‌లో 4 సెంట్ల (40x45) ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మబడును. బోరు, మున్సిపల్ వాటర్, కర్నూలు. ధర: 85 లక్షలు ఫైనల్. సం.ప్ర:94907 27245 [L-780971]

SERVICES

DISTRIBUTORS
■Wanted District Wise Stockists for European Sofa Fabrics, Wallpapers. Call: 9182931347 [QA-5920]

SECOND SALE
■స్కూల్స్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులు క్లాసు రూమ్‌లో చదువుకునే మంచి నాణ్యమైన పాత బెంచీలు అమ్మబడును. ఫోన్స్ : 91000 69416, 92487 33342 [G-4647]

బంగారం కొనబడును
■మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647 [V-5928]

WANTED
■బ్యాంక్‌లో జీరో అకౌంట్ & డీమాట్ అకౌంట్ ఓపెన్ చేయుటకు టీమ్ లీడర్లు, ఎగ్జిక్యూటివ్స్ జిల్లాల వారీగా ఫీల్డ్ వర్క్ చేయడానికి కావలెను. ✆ 9000226327. [T-1225285]

■జిల్లాలో ప్రముఖ ఫైనాన్స్ Recovery సంస్థలో పనిచేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను. MALE (కలెక్షన్ & లేపో ఎగ్జిక్యూటివ్స్) కావలెను. Q: 10th - డిగ్రీ ✆ 77991 11097, 98857 95967. W/A 779911 1098 [O-191615]

■మా సంస్థ నందు P/F టైం వర్క్ చేయుటకు టెన్త్/ఇంటర్/డిగ్రీ/MBA అభ్యర్థులు 50 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T-10K, F/T-22K ఆదాయం. వర్క్ ఫ్రం హోం. ✆ 78159 79008 [B-257]

■గ్రీన్‌కో సోలార్ & Hydropower (పిన్నాపురం, ఓర్వకల్లు, కర్నూలు జిల్లా)లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ: 13,500/– + రూమ్ ఉచితం. ఇంటర్వ్యూ తేదీలు: సెప్టెంబర్: 14,15,17. విద్యార్హత: 10th, సెల్: 81061 84820, 96529 75114 [L-780982]

■హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం:18K. హైదరాబాద్: Ph: 9640258899, విజయవాడ: 9640648899 [HA-612]

■DEC INFRASTRUCTURE & PROJECTS (INDIA) PVT LTD., require Quantity Surveyor (QS) having 7 to 10 Yrs of Experience in Building Projects. Qualification : B.Tech or Diploma in Civil. Walk in interview : 15.09.2023 to 30.09.2023. Location: Jaganathagattu, Kurnool. Mobile No: 98859 17003, 93462 46032. Email: hr@decinfra.com, decjagannathagattu@gmail.com [L-798793]

■కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 12,000–35,000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7993583999 [HA-608]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ వింగ్
94909 94349
94412 10725
4 Lines Classified Rs. 300/-
For Extra Line Rs. 75/-
Classified Display Rs. 215/-

సాక్షి ఫ్యామిలీ
కర్నూలు
శుక్రవారం ॥ 15-9-2023

ఫ్యాషన్





విలేజ్ అండ్ వింటేజ్ స్టైల్

విలేజ్ అండ్ వింటేజ్ స్టైల్‌ని ఇప్పుడు యూత్ ఫాలో అవుతోంది. ఫోక్ సాంగ్స్‌ని ఆనందించినట్టే ఫోక్ డ్రెస్సింగ్‌తో ఆకట్టుకోవాలనుకుంటున్నారు. ట్రెండ్‌ను ఫాలో అవ్వద్దు, ట్రెండ్ సెట్టర్‌గా ఉండాలి అనే ట్యాగ్‌తో కొంత వెస్టన్ టచ్‌ని జత చేసి మరీ మెరిసిపోతున్నారు. ఈ గణపతి నవరాత్రులకు మనదైన కళతో వెలిగి పోవాలనుకునేవారికి ఈ స్టైల్ సరైన ఎంపిక అవుతుంది.

ధోతీ ప్యాంట్స్‌లో ఎన్నో మోడల్స్ వచ్చాయి. ఇవి అబ్బాయిల కోసమే అనేది పాత మాట. ప్రాచీన జానపద మూలాంశాలతో మనదైన సంప్రదాయ కళతో రూపొందింది ఈ స్టైల్. టులిప్ ప్యాంట్‌గా టర్న్ అయిన ఈ స్టైల్ ఈ నవరాత్రి వేడుకలలో హైలైట్ కానుంది. హెవీ ఎంబ్రాయిడరీ, పాట్లీ, షెల్ లేస్ ఉన్న ఫ్లెయిరీ కేడియా టాప్ నవరాత్రి ఉత్సవంలో రాక్ అండ్ రోల్ చేయడానికి పర్ఫెక్ట్ అవుట్ ఫిట్. ఇవి విదేశాలలోనూ చాలా ప్రాచుర్యం పొందాయి. చందేరీ, మధుబని, బ్లాక్ ప్రింట్‌లతో కలిపి ఈ ప్రత్యేకమైన దుస్తులను సిద్ధం చేస్తున్నారు డిజైనర్లు.



షర్ట్ అండ్ స్కర్ట్

ప్రింటెడ్ స్కర్ట్ లేదా పలాజో స్కర్ట్, కాలర్ నెక్ షర్ట్ సౌకర్యంగానూ ఉంటుంది. విలేజ్ స్టైల్‌కి వెస్టన్ టచ్ ఇచ్చినా సంప్రదాయ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ట్రైబల్ జ్యువెలరీ ధరిస్తే చాలు న్యూ లుక్‌తో మెరిసి పోతారు.

చెక్స్ శారీస్..

సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా మనదైన సంస్కృతిని ప్రతిబింబించేది చీరకట్టు. మామూలు రోజుల్లో ఎలా ఉన్నా, పండగలు, ప్రత్యేక రోజుల్లో మాత్రం చీర ధరించడం ఇప్పటికీ చూస్తుంటాం. అయితే.. వింటేజ్, విలేజ్‌తో పాటు ఫోక్ స్టైల్ కూడా కట్టులో తీసుకురావాలంటే మాత్రం చెక్స్ కాటన్ శారీ, సిల్వర్ జ్యువెలరీ మంచి ఎంపిక అవుతుంది.





మనవైన హ్యాండ్లూమ్స్

ఇక్కత్, బ్లాక్ ప్రింట్ అనార్కలీ, అంగరఖా, లాంగ్ గౌన్లు విలేజ్ స్టైల్‌లో ఆకట్టుకుంటాయి. ఘాగ్రా లేదా ఏదైనా పట్టు లెహంగా వంటివి ధరించినప్పుడు పటోలా దుపట్టాలు వేసుకుంటే విలేజ్ స్టైల్‌కి దగ్గరగా ఉన్నట్టే కాదు ప్రత్యేకంగానూ కనిపిస్తారు.





వినాయకుడికి వెరైటీ స్వీట్లు

ఈసారి వినాయకుడికి ఎంతో ఇష్టమైన ఉండ్రాళ్లు, ఇతర నైవేద్యాలతోపాటు... వైవిధ్యభరితమైన మరెన్నో స్వీట్లను తినిపించి ప్రసన్నం చేసుకుందాం....

వంటిల్లు



బనానా మోదక్

కావలసినవి: గోధుమ పిండి – కప్పు; అరటిపండ్లు – రెండు; బెల్లం – ముప్పావు కప్పు; పచ్చికొబ్బరి తురుము – టేబుల్ స్పూను; అటుకులు – రెండు టేబుల్ స్పూన్లు; సూజీ రవ్వ – రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు – చిటికెడు; నెయ్యి – రెండు టేబుల్ స్పూన్లు; యాలకుల పొడి – పావు టీస్పూను; నూనె – డీప్‌ఫ్రైకి సరిపడా.

తయారీ: ● అరటిపండ్లు, బెల్లం, కొబ్బరి తురుము, అటుకులు, సూజీరవ్వను మిక్సీజార్‌లో వేసి కొద్దిగా నీళ్లుపోసి పేస్టులా గ్రైండ్ చేయాలి ● ఈ పేస్టుని పెద్దగిన్నెలో వేసి... గోధుమ పిండి, ఉప్పు, నెయ్యి, యాలకుల పొడి అన్ని కలిసి పోయేలా చక్కగా కలపాలి ● ఇప్పుడు ఈ పిండిని మోదక్‌లా లేదా నచ్చిన ఆకారంలో చేసుకుని మరుగుతోన్న నూనెలో వేసి డీప్ ఫ్రైచేయాలి ● మీడియం మంట మీద రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు ఫ్రై చేస్తే బనానా మోదక్ రెడీ.



పనస పాతోలి

కావలసినవి: బియ్యం – కప్పు; పనసపండు తురుము – ఒకటిన్నర కప్పులు (తొనలను సన్నగా తురమాలి); పచ్చికొబ్బరి తురుము – పావు కప్పు; అరటి ఆకులు – పాతోలీకి సరిపడా.

స్టఫింగ్ కోసం: పచ్చికొబ్బరి తురుము – కప్పు; బెల్లం – ముప్పావు కప్పు; యాలుకలుపొడి – అరటీస్పూను.

తయారీ: ● బియ్యాన్ని కడిగి రెండు గంటలపాటు నానబెట్టుకోవాలి ● మందపాటి బాణలిలో బెల్లం, నాలుగు టేబుల్ స్పూన్ల నీళ్ల పోసి వేసి మరిగించాలి ● బెల్లం కరిగి నురగలాంటి బుడగలు వస్తున్నప్పుడు పచ్చికొబ్బరి తురుము వేయాలి ● పాకంలో గరిట పెట్టి కలియతిప్పుతూ మిశ్రమం దగ్గర పడేంత వరకు మగ్గనివ్వాలి ● నీరంతా ఇంకిపోయినప్పుడు అర టీస్పూను యాలకుల పొడి కలిపి చల్లారనివ్వాలి ● ఇప్పుడు నానిన బియ్యంలో నీళ్లు తీసేసి బ్లెండర్‌లో వేయాలి ● దీనిలోనే పనసపండు తురుము, కొబ్బరి తురుము వేసి మెత్తని పేస్టులా గ్రైండ్ చేయాలి ● గ్రైండ్ అయిన మిశ్రమాన్ని గిన్నెలో తీసుకోవాలి ● ఇప్పుడు అరటి ఆకులను శుభ్రంగా కడిగి, తడిలేకుండా తుడుచుకోవాలి ● రుబ్బుకున్న బియ్యం పేస్టుని అరటి ఆకులపైన మందపాటి పొరలాగా వేసుకోవాలి. పొర మరీ మందంగా, మరీ పలుచగా కాకుండా మీడియంగా ఉండాలి ● చల్లారిన బెల్లం కొబ్బరి తురుముని పొరపైన మధ్యలో వేయాలి ● ఇప్పుడు అరటి ఆకుని నిలువుగా మడిచి ఆవిరి పాత్రలో పెట్టుకోవాలి ● ఈ ఆకులను ముప్పై నిమిషాలపాటు ఆవిరిమీద ఉడికిస్తే పనస పాతోలీ రెడీ.



సేమియా లడ్డు

కావలసినవి: వేయించిన సేమియా – కప్పు; కోవా – అరకప్పు; పంచదార – ఐదు టేబుల్ స్పూన్లు; రోజ్‌వాటర్ – టీస్పూను; బాదం పలుకులు – మూడు టేబుల్ స్పూన్లు.

తయారీ: ● బాణలిలో పంచదార వేసి సన్నని మంటమీద కరగనివ్వాలి ● పంచదార కరుగుతున్నప్పుడే కోవా వేసి తిప్పాలి ● పంచదార కరిగి మిశ్రమం దగ్గర పడినప్పుడు సేమియా, బాదం పలుకులు వేసి కలపాలి ● అన్ని చక్కగా కలిసిన తరువాత రోజ్‌వాటర్ వేసి మరోసారి కలిపి స్టవ్ మీద నుంచి దించేయాలి ● ఇప్పుడు మిశ్రమాన్ని లడ్డుల్లా చుట్టుకుంటే వర్మిసెల్లి లడ్డు రెడీ.



పతిశప్త

కావలసినవి: మైదా – అరకప్పు; సూజీ రవ్వ – నాలుగు టేబుల్ స్పూన్లు; బియ్యప్పిండి – రెండు టేబుల్ స్పూన్లు; పంచదార పొడి – టేబుల్ స్పూను; వంటసోడా – పావు టీస్పూను; పాలు – కప్పు; నెయ్యి – నాలుగు టేబుల్ స్పూన్లు.

స్టఫింగ్ కోసం: కోవా – కప్పు; ఎండుకొబ్బరి పొడి – ముప్పావు కప్పు; పంచదార పొడి – అర కప్పు; జీడిపప్పు – పది (సన్నగా తరగాలి); యాలకుల పొడి – అరటీస్పూను.

తయారీ: ● పెద్దగిన్నెలో సూజీ రవ్వ, బియ్యప్పిండి, వంటసోడా టేబుల్ స్పూను పంచదార పొడి, పాలు వేసి దోశ బ్యాటర్‌లా కలుపుకోని అరగంట నానబెట్టుకోవాలి ● బాణలిలో కోవా వేసి సన్నని మంట మీద వేయించాలి ● రంగు మారి మంచి వాసన వస్తున్నప్పుడు మంట ఆపేసి కొబ్బరి, పంచదార, యాలకులపొడి, జీడిపప్పు తరుగు వేసి కలపాలి ● ఇప్పుడు వేడెక్కిన పెనంపై కలిపి పెట్టుకున్న బ్యాటర్‌ను టేబుల్ స్పూను వేసి పలుచని చిన్న అట్టులా పోసుకోవాలి. దీనిచుట్టూ నెయ్యివేసి రెండు వైపులా బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు కాల్చాలి ● చక్కగా కాలిన అట్టు మధ్యలో కోవా మిశ్రమం వేసి రోల్‌లా చుట్టి పక్కన పెట్టుకోవాలి ● ఇలా బ్యాటర్ మొత్తాన్నీ రోల్స్‌లా చేసుకుంటే పతిశప్త రెడీ.



స్వీట్ సందేశ్

కావలసినవి: ఉడికించిన చిలగడ దుంప – పెద్దది ఒకటి; పచ్చికొబ్బరి తురుము – ముప్పావు కప్పు; జీడిపప్పు పొడి – పావు కప్పు; కొబ్బరి పాలు – అరకప్పు; పంచదార – అరకప్పు; యాలకులపొడి – అరటీస్పూను; రోజ్ వాటర్ – టీస్పూను.

తయారీ: ● చిలగడ దుంప తొక్క తీసి ఉండలు లేకుండా మెత్తగా చిదుముకోవాలి ● చిదుముకున్న చిలగడ దుంప మిశ్రమంలో జీడిపప్పు పొడి వేసి కలపాలి ● పంచదారలో కొద్దిగా నీళ్లుపోసి సుగర్ సిరప్‌ను తయారు చేసుకోవాలి ● సిరప్ తయారయ్యాక కొబ్బరి తురుము వేసి కలుపుతూ ఉండాలి ● తీగ పాకం వచ్చినప్పుడు చిలగడదుంప మిశ్రమాన్ని వేసి కలపాలి ● మిశ్రమం దగ్గర పడుతున్నప్పుడు కొద్దిగా కొబ్బరిపాలు వేయాలి ● మధ్యలో కొబ్బరి పాలతోపాటు యాలకులపొడి, రోజ్ వాటర్ వేసి కలుపుతూ మొత్తం కొబ్బరి పాలు అయిపోయేంత వరకు మగ్గనివ్వాలి ● దాదాపు ఇరవై నిమిషాల తరువాత ఈ మిశ్రమం దగ్గర పడుతుంది. అప్పుడు స్టవ్ ఆపేసేయాలి ● గోరువెచ్చగా ఉన్నప్పుడే మిశ్రమాన్ని చేతులతోగానీ, మౌల్డ్స్‌లోవేసి నచ్చిన ఆకారంలో వత్తుకుంటే స్వీట్ సందేశ్ రెడీ.



కేసి మిథోయ్

కావలసినవి: తాజా బియ్యప్పిండి – రెండు కప్పులు; పచ్చికొబ్బరి తురుము – కప్పు; పంచదార పొడి – అరకప్పు; యాలకులపొడి అరటీస్పూను; కొబ్బరి నీళ్లు – అరకప్పు.

తయారీ: ● తడి బియ్యప్పిండిని ఒక గిన్నెలో వేసుకోవాలి ● దీనిలో కొబ్బరి తురుము, పంచదార పొడి, యాలకుల పొడి వేసి కలపాలి ● అవసరాన్ని బట్టి కొబ్బరి నీళ్లను కొద్ది కొద్దిగా వేసి పిండిని ముద్దలా కలుపుకోవాలి ● పిండి ముద్దను చిన్న భాగాలుగా చేసి, ఉండలుగా చుట్టుకోవాలి ● పిండి మొత్తాన్ని ఉండలుగా చుట్టుకుంటే కేసి మిథాయ్ రెడీ ● కొబ్బరి నీళ్లకు బదులు కొద్దిగా నెయ్యికూడా కలుపుకోవచ్చు ● రిఫ్రిజిరేటర్లో రెండుమూడురోజుల వరకు ఇవి తాజాగా ఉంటాయి.

న్యూస్‌మేకర్

ఆగొద్దు, పరుగు తీయండి


విత్య, నిత్య

'ముగ్గురు ఆడపిల్లల్ని కన్నావ్. ఎలా పెంచుతావో' అని ఆ తల్లికి దారిన పోయేవారంతా సానుభూతి తెలిపేవారు. పేదరికంతో అలమటిస్తున్న కుటుంబం అది. ఆ తల్లి తన కూతుళ్లను ఆపదలచలేదు, ఆగిపోనివ్వలేదు. 'ఫ్రీగా తిండి పెడతారు. తిని పరిగెత్తండి' అని ఇద్దర్ని తీసుకెళ్లి స్పోర్ట్స్ హాస్టల్‌లో పడేసింది. కవలలైన ఆ ఇద్దరు అక్కా చెల్లెళ్లు ఇవాళ భారతదేశంలో మేలైన అథ్లెట్లుగా మారారు. ఆసియన్ గేమ్స్‌కు క్వాలిఫై అయ్యారు. కోయంబత్తూరుకు చెందిన విత్య, నిత్యల పరుగు కథ ఇది.

అబ్బాయిలు పుడితేనేనా సంతోషం? అమ్మాయిలు పుడితే బాధ పడాలా?

'నాకు లేని బాధ మీకెందుకు?' అని ఇరుగు పొరుగు వారితో అనేది మీనా.

కోయంబత్తూరులో నిరుపేదల కాలనీలో నివాసం ఉన్న మీనాకు మొదటి కాన్పులో ఆడపిల్ల పుట్టింది. 'సత్య' అనే పేరు పెట్టింది. రెండో కాన్పులో ఏకంగా కవల ఆడపిల్లలు పుట్టారు. వారికి 'విత్య', 'నిత్య' అనే పేర్లు పెట్టింది. భర్త రామరాజ్ లారీ డ్రైవరు. డ్యూటీ ఎక్కితేనే సంపాదన. ఇంట్లో ఎప్పుడూ పేదరికమే. దానికి తోడు 'ముగ్గురు ఆడపిల్లలు'! 'ఎలా పెంచుతావో ఏమో' అని ఇంటికొచ్చిన అందరూ అనేవారు. కాని మీనా అస్సలు బాధ పడలేదు. భయపడలేదు. ఆడపిల్లలే కదా అని ఇంట్లో మగ్గేలా చేయలేదు. 'నా పిల్లలు చదువుకోవాలి. ఆడపిల్లలు పైకి రావాలంటే చదువే దారి' అని స్కూల్లో చేర్చింది. పెద్దమ్మాయి సత్య చక్కగా చదువుకుంటే కవలలు విత్య, నిత్యలు స్కూల్లో హాకీ బాగా ఆడటం మొదలుపెట్టారు. కాని ఇంట్లో ప్రతి పూటా ఐదుగురికి ముద్ద నోట్లోకి వెళ్లాలంటే కష్టమైన సంగతి. స్కూల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ద్వారా స్పోర్ట్స్ స్కూల్ గురించి తెలిసింది. ఆ స్కూల్లో చేర్పితే చదువుతోపాటు ఆటలు నేర్పిస్తారు అని తెలుసుకుంది మీనా. ఇద్దరు కూతుళ్లు చిన్న పిల్లలు. ఏడవ తరగతిలో ఉన్నారు. కళ్ల ముందు పెరగాల్సిన బిడ్డలు. 'ఏం పర్వా లేదు. మీ భవిష్యత్తే ముఖ్యం. స్పోర్ట్స్ స్కూల్లో కడుపు నిండా తిని బాగా పరిగెత్తండి' అని చెప్పి కవల సోదరీమణులైన విత్య, నిత్యలను కోయంబత్తూరులోని స్పోర్ట్స్ స్కూల్‌లో చేర్పింది. ఆ తల్లి తపనను కూతుళ్లు అర్థం చేసుకున్నారు. బాగా ఆడారు. ఇవాళ విజేతలుగా నిలిచారు.

ఆసియా గేమ్స్ ఆశాకిరణాలు

మన దేశం నుంచి ఆసియా గేమ్స్‌లో పాల్గొన్న కవల క్రీడాకారులు తక్కువ. వారిలో మహిళా అథ్లెట్లు ఇంకా తక్కువ. మరో తొమ్మిది రోజుల్లో హాంగ్జవ్ (చైనా)లో మొదలుకానున్న ఆసియన్ గేమ్స్‌లో విత్య రామరాజ్, నిత్య రామరాజ్ పేర్లతో ఈ కవలలు పాల్గొనబోతున్నారు. విత్య 400 మీటర్ల హర్డిల్స్, ఫ్లాట్ రన్‌లో పాల్గొంటుంటే నిత్య 100 మీటర్ల పరుగులో పాల్గొననుంది. మన దేశం నుంచి మొత్తం 65 మంది ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్లు ఆసియా గేమ్స్ కోసం ఎంపికైతే వారిలో విత్య, నిత్య ఉన్నారు. 'ఇద్దరం ఎంపిక కావడంతో అమ్మ ఆనందానికి అవధులు లేవు. ఎవరో ఒకరు మాత్రమే అయితే ఆమె తప్పక బాధపడేది. ఆమె కోసం, దేశం కోసం ఎలాగైనా పతకాలు సాధించాలనే పట్టుదలతో ఉన్నాం' అన్నారు విత్య, నిత్య.

పి.టి. ఉషతో సమానంగా

విత్య రామరాజ్ చెన్నైలో శిక్షణ పొంది గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ స్థాయి బంగారు పతకాలు గెలుస్తూ వచ్చింది. రెండ్రోజుల క్రితం చండీగఢ్‌లో జరిగిన గ్రాండ్‌ప్రిలో 400 మీటర్ల హర్డిల్స్‌ను 55.4 సెకెండ్లలో పూర్తి చేసింది. ఇది 1984 ఒలింపిక్స్‌లో పి.టి. ఉష రికార్డుకు కేవలం 0.01 సెకండ్ల కంటే తక్కువ. అంటే 39 సంవత్సరాల తర్వాత ఆ స్థాయి ప్రతిభను చూపే అథ్లెట్‌గా విత్య అవతరించింది. ఆనాడు ఆమె తల్లి ఆమెను ప్రోత్సహించకపోతే, ఆడపిల్లే అనుకుని ఖర్మకు వదిలిపెడితే ఈ రోజున ఇంత ప్రతిభతో నిలిచేదా? అలాగే నిత్య కూడా 100 మీటర్ల హర్డిల్స్‌లో మంచి ప్రతిభ చూపుతోంది. 'మేమిద్దరం ఆసియా గేమ్స్‌లో మెడల్స్ సాధించి ఒలింపిక్స్‌కు వెళ్లాలని అనుకుంటున్నాం. ఆశీర్వదించండి' అంటున్నారు విత్య, నిత్య.

ఇలాంటి క్రీడాకారిణులకు అందరి ఆశీస్సులూ ఉంటాయి.


తల్లి మీనాతో విత్య, నిత్య